

మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట


# కలిసికట్టుగా అయిజ పట్టణాన్ని అభివృద్ధి చేద్దాం:ఎమ్మెల్యే అబ్రహాం



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే అబ్రహాం

**అయిజ, జులై 19 ప్రభాతవార్త :** వర్గాలకతీతంగా అయిజ పట్టణాన్ని కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే వి.ఎం అబ్రహాం పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 5.70 కోట్ల రూపాయలతో పెద్దవాగుపై నిర్మాణం చేపట్టిన హై లెవల్ బ్రిడ్జి పనులను స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో అభివృద్ధి పనులు శరవేగంగా నడుస్తున్నాయని పనులకు అడ్డంగా కలగకుండా అందరు కలిసికట్టుగా పాల్పంచుకుందామని పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో మున్సిపాలిటీల అభివృద్ధికై ముఖ్యమంత్రి కెసిఆర్ మున్సిపల్ మంత్రి ఆధ్వర్యంలో అధిక నిధులు కేటాయించారని ఇందులో భాగంగానే అయిజ మున్సిపాలిటీకి 25 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. హై లెవల్ బ్రిడ్జి పనులను త్వరితగతిన పూర్తిచేసి తొందరలోనే ప్రజలకు అందుబాటులోకి తేవాలని కాంట్రాక్టర్లు ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు సంకాపురం రాముడు, వివిధ వార్డులకౌన్సిలర్లు, అలాగే గ్రామాలసర్పంచ్‌లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## 45 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి:జిల్లా కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, జులై 19 ప్రభాతవార్త :** బుధవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లాలోని మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులు, మెంటరింగ్ డిఆర్పీలు, జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారులతో వెలుగు కార్యక్రమాలను సమీక్షించారు. జులై 10 నుండి జిల్లాలోని రెండవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు విద్యార్థులందరికి అమలు పరుస్తున్న వెలుగు అభ్యాసమిత్ర కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అందరు ప్రణాళికా బద్ధంగా బోధన చేస్తూ విద్యార్థులకు ఇచ్చిన అభ్యాసమిత్ర వర్క్ బుక్‌లను సమయానుసారం పూర్తిచేయించాలని అందుకు ఉపాధ్యాయులు మొదటి నలభై అయిదు నిమిషాలు ప్రణాళిక పద్దతిన బోధన తర్వాతి 45నిమిషాలు వర్క్‌బుక్‌ల సాధనను నియమబద్ధంగా చిత్తశుద్ధితో చేయాలని కోరారు. మొదటి 45 నిమిషాల తరగతి గది బోధనలో, వర్క్‌బుక్‌ల వినియోగంలో ఎదురవుతున్న సవాళ్లను సంబంధిత నోడల్ అధికారులు పూర్తి 90 నిమిషాలు తరగతిని పరిశీలించాకే తగు సహాయ సూచనలు ఇవ్వాలని ప్రతిరోజు తప్పనిసరిగా రెండు పాఠశాలలు సందర్శించాలని అన్నారు. జిల్లాలోని రెండు, మూడో తరగతిలకు లెవల్ 1,4,5 తరగతి వరకు లెవల్ 2, ఆరు, ఏడు తరగతులకు లెవల్ 3 వర్క్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది. జిల్లాస్థాయిలో అమలు పరుసునతన్న ప్రత్యేక కార్యక్రమం వెలుగు అభ్యాస మిత్రను ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో అమలు పరచాలన్నారు. టీచర్ హ్యాండ్ అవుట్ వాడకుండా కేవలం వర్క్‌బుక్‌నే బోధిస్తున్నట్లు సంబందిత నోడల్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వర్క్‌బుక్‌ను విద్యార్థి స్వతహాగా పూర్తి చేసేలా సీ గ్రేడ్ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు వాట్సాప్ ద్వారా పంపే సబ్జెక్టు వారి సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ వెలుగు కార్యక్రమాన్ని అమలు పరచాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా రెండవ తరగతి నుండి ఏడవ తరగతి విద్యార్థులందరికి వర్క్‌బుక్‌లు (తెలుగు, ఆంగ్లం, గణితం)లలో అదేవిధంగా రాసుకునేందుకు రెండు నోట్ పుస్తకాలు ప్రత్యేకంగా ఈ వెలుగు కార్యక్రమం ద్వారా అందించడం జరిగిందని వాటి వినియోగం 100 శాతం జరగాలని అన్నారు. ఈ సమీక్షలో ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరల్ అధికారులు నాగార్జునరెడ్డి, పద్మ, నళిని, ఎంఈఓలు, మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారులు, డిఆర్పీలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

## ప్రజలకు అండగా సీఎం సహాయ నిధి..!

### సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాల ప్రతినిధి, జులై 19 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెలేన బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులను అందుకున్న లబ్దిదారులలో ఎ రోజమ్మకు చికిత్స నిమిత్తం రూ.60వేలు, సోమన్న రూ.60 వేలు, త్యాన్న రూ.36వేలు, బాబీ ఆఫ్ ఆశ్విని రూ. 34 వేలు, శివశంకర్ రూ 31.500, అంజమ్మ రూ. 28 వేలు, మౌలమ్మ ప్రభుదాస్‌కు రూ. 26 వేలు, లక్ష్మి రూ. 25500లు, నర్సప్ప రూ. 23 వేలు, శశికళకు రూ.23 వేలు, మసీద్ రూ. 20 వేలు, మహెంద్రకు రూ. 19 వేలు, మాస్టర్ నవీన్‌కుమార్‌కు రూ.18వేలు, శంకరమ్మకు రూ.18వేలు, పద్మమ్మకు రూ.14వేలు, కల్పనకు రూ.12వేలు, సుమశ్రీ రూ.11వేలు, తిమ్మప్పకు రూ.10,500 చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టి డబ్బులను సీఎం సహాయనిధి ద్వారా 50 శాతం డబ్బుల రూపంలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం కెసిఆర్ అని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాగోలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధికి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న లబ్దిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా చెక్కుల ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, మండల పార్టీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు హనుమంతునాయుడు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి, సింగిల్ విండో డైరెక్టర్లు, మండల పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.



సీఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

# సర్కార్ బడులకు మహార్దశ..!

### – ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**వంగూరు, జులై 19 ప్రభాతవార్త:** సర్కార్ బడులను అభివృద్ధి పరిచి గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్న బడుగు, బలహీన వర్గాల విద్యార్థినీ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించడంతో పాటు సర్కార్ బడులను అభివృద్ధి పర్చేందుకు మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని తీసుకొచ్చి నూతన భవనాలను నిర్మించి చదువును విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. బుధవారం వంగూరు మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో రూ.12లక్షలతో నిర్మించనున్న అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యాభివృద్ధి కోసం మధ్యాహ్న భోజన పథకం, వసతి గృహాలకు సన్నబియ్యం, ఉచిత పుస్తకాలు, విద్యార్థులకు 2 జతల యూనిఫామ్స్ పంపిణీ చేస్తూ సర్కార్ బడుల్లో 100 శాతం హాజరు శాతం పెరిగేందుకు కృషి చేస్తుందని ఆయన తెలిపారు. గతంలో ఎన్నడు లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో పర్యటిస్తూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రజలతో చర్చించి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజునాయక్, ఎంఈఓ శంకర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యులు హామీద్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, నాయకులు గణేష్‌రావు, అరవింద్‌రెడ్డి, ఎల్లగౌడ్, లాలుయాదవ్, కంపల్లి దేవా, సాయిలు, అంకు సురేందర్, మొగులాల్, పార్వతమ్మ నాగేష్, నర్సిరెడ్డి తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గువ్వల బాలరాజు



అదనపు గదుల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

# రైతుల పక్షపాతి కెసిఆర్..!

### ఉచిత విద్యుత్‌కై జై కొడుతున్న రైతన్నలు

### జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి



ఉచిత విద్యుత్‌కు మద్దతుగా నిలిచిన రైతులతో జడ్పీ చైర్‌పర్సన్

**చిన్నచింతకుంట, జులై 19 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రైతన్న సంక్షేమానికి కెసిఆర్‌ప్రభుత్వం పనిచేస్తుందని జడ్పీచైర్‌పర్సన్‌స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలపరిధిలోని లాల్‌కోట క్లస్టర్‌లోని రైతువేదిక వద్ద మండల రైతు సమన్వయసమితి అధ్యక్షులు మన్యంగౌడ్ అధ్యక్షతన లాల్‌కోట, బండర్‌పల్లి, మల్లమర్రి గ్రామాలకు చెందిన రైతులు కెసిఆర్‌ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల ఉచితవిద్యుత్‌కు మద్దతుగా నిలుస్తున్నారని ఆమె తెలిపారు. రైతులకు పెట్టుబడిసాయం, సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణీ అందిస్తూ కెసిఆర్‌ప్రభుత్వం రైతుపక్షపాతి ప్రభుత్వంగా నిలిచిందని ఆమె తెలిపారు. మూడుగంటలు ఉచితవిద్యుత్ చాలని టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడారని ఇలాంటి నేతలకు ఓట్లేసి గెలిపిస్తే మన భూములు ఎడారిగా మారుతాయని ఆమె తెలిపారు. రైతునే రాజుగా మార్చిన నాయకుడు కెసిఆర్ అని మూడుగంటల ఉచితవిద్యుత్ చాలన్న కాంగ్రెస్ కావాలా 24గంటల ఉచితవిద్యుత్ ఇస్తున్న కెసిఆర్ ప్రభుత్వం కావాలా రైతులే నిర్ణయించుకోవాలని ఎంపిపి హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి వట్టెం రాజేశ్వరి రాము, పార్టీ మండల అధ్యక్షులు కోటరాము, లాల్‌కోట, బండర్‌పల్లి, పల్లమర్రి, గ్రామ సర్పంచ్‌లు సంధ్యారత్నం, సతీష్, రవిందర్‌రెడ్డి, శ్రీకురుమూర్తి దేవస్థానచైర్మన్ ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మన్ దశరథ్‌రెడ్డి, లాల్‌కోటఉపసర్పంచ్ పద్మ భాస్కర్, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..

**కోయిల్‌కొండ, జులై 19 ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని మండల జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ నారాయణయాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మల్కాపూర్ గ్రామంలోని రైతువేదిక దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలోని తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తూ 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తుంటే ఇది చూసి ఓర్వలేని కాంగ్రెస్‌పార్టీ రైతులపట్ల అవాక్కులు చవాక్కులు పేల్చడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న జిమ్మిక్కులను రైతులు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రైతుల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రైతులను ఆర్థికంగా ఆదుకుంటున్న ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోయిల్‌కొండ గ్రామ సర్పంచ్ బి.కృష్ణ, రైతుబంధు సమితి అధ్యక్షుడు మల్లయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు భీంరెడ్డి, మోదీపూర్‌సర్పంచ్ రవి, మల్కాపూర్ ఎంపిటిసి సునిత రాజేందర్‌రెడ్డి, మాజీసర్పంచ్ ప్రతాపరెడ్డి, కేశవాపూర్ సర్పంచ్ బత్తుల మొగులయ్య, పెర్కివ్ ఎంపిటిసి శ్రీధర్‌కిషోర్, మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు లక్కి లక్ష్మీనారాయణగౌడ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటిసి సభ్యుడు విజయభాస్కర్‌రెడ్డి

## జిఓ 60 ప్రకారం ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందించాలి..

**కార్మికుల వేతనాల్లో భారీ కోతలు పెడుతున్న వెంకటయ్య ఏజెన్సీని రద్దు చేయాలి**

**తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్**

**వేతనాలు పెంచాలని ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా. శివశంకర్‌కు వినతిపత్రం అందజేత**

**లింగాల, జులై 19 ప్రభాతవార్త :** జిఓ 60 ప్రకారం ఆసుపత్రి కార్మికులకు వేతనాలు అందించాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోని లింగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ విభాగాల కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం కార్మికుల వేతనాల్లో పిఎఫ్ ఈఎస్ఐల చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడుతున్న వెంకటయ్య ఏజెన్సీని రద్దు చేయాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డా.శివశంకర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమానికి హాజరైన తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి. సురేష్ మాట్లాడుతూ కార్మికుల అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రిలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమానికై పిఆర్‌సి జిఓ నంబర్ 60 ప్రకారం రూ.15600 వేతనాలు పెంచుతూ టెండర్స్ విధానం ద్వారా ఏజెన్సీలను ఎంపిక చేశారని ఆయన అన్నారు. కాని గుత్తేదారులు ప్రభుత్వ నిబంధనలను, వైద్య విధాన పరిషత్ కమిషనర్ ఆదేశాలను బుట్టదాఖలు చేసి ఇష్టానుసారంగా కార్మికుల వేతనాల్లో భారీ కోతలు పెడుతున్నారని మండిపడ్డారు. పది నెలలు గడుస్తున్నా వెంకటయ్య సెక్యూరిటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ ఇప్పటికి కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ ఖాతా నంబర్లు కూడా తెరవలేదని ఆరోపించారు. ఇంత బహిర్గతంగా ప్రభుత్వ ధనాన్ని కాంట్రాక్టర్ దోచుకుంటున్న కాసుల కక్కుర్తిలో అధికారులు కక్కుర్తిలో అధికారులు చర్యలు తీసుకోకుండా కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతూ కార్మికులను తీవ్రమైన శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్ అక్రమాలపై విచారణ జరిపి వెంకటయ్య సర్వే బ్లాక్ లిస్టు పెట్టి రద్దుచేసి క్షేత్రస్థాయిలో కార్మికులకు పూర్తిస్థాయి వేతనం అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.



ఆసుపత్రి కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తున్న దృశ్యం

**లింగాల సామాజిక ఆరోగ్య కేంద్రం బ్రాంచ్ ఏఐటియుసి నూతన కమిటీ ఎన్నిక..**

లింగాల ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం బ్రాంచ్ తెలంగాణ మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రాంచ్ గౌరవ అధ్యక్షులుగా జి.బాలరాజు, అధ్యక్షులు చెంచు ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శిగా గీత, ఉపాధ్యక్షులుగా భీమసేన, జ్యోతి, సహాయ కార్యదర్శులుగా నిర్మల, జలీల్, కోశాధికారిగా చంద్రకళ, కార్యవర్గ సభ్యులుగా మల్లమ్మ, అరుణ, చంటి, మల్లేష్, రామేశ్వరమ్మలతో పాటు మరో ముగ్గురిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలి..

### జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, జులై 19 ప్రభాతవార్త :** 18 నుండి 29 సంవత్సరాల వయస్సు గల వారందరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా పేర్లు నమోదు చేసి, ఎలాంటి తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేయాలని, శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, ఎన్నికల విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, విధులు సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశపు హాలులో జిల్లాస్థాయి మాస్టర్ శిక్షకులచే, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులకు ఏర్పాటు చేసిన బూత్‌స్థాయి అధికారులు, ఫొటో ఎలక్టోరల్ రోల్ 2వ స్పెషల్ సమ్మరి రివిజన్ 2023 పై శిక్షణ, అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సమర్థవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేయాలని, ఈనెల 27 లోపల పెండింగ్‌లో ఉన్న ఫామ్స్ అన్ని పూర్తి చేయాలని అన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబతాను ఇప్పటివరకే పూర్తి చేశామని, (బిఎల్ఓ) యాప్‌లో వివరాల నమోదు ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, బిఎల్ఓలు అందరు ఏఈఆర్ఓలు చెప్పినట్లు చేయాల్సి ఉంటుందని, బూత్‌స్థాయి అధికారులు గరుడ యాప్‌ను ఉపయోగించే విధంగా చూడాలని తెలిపారు. ప్రతిసారి చేసే సమ్మరి రివిజన్‌లో లోటుపాట్లు సరిదిద్దుకుని ఏ దశలోను తప్పిదాలకు తావు లేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా, లేదా చూసుకోవాలని తెలిపారు. పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కి.మీ. దూరంలో, ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుంచి వివరాలను తొలగించాలన్నారు. అనాథలు, ఒంటరి, కూలీ కోసం ఊరూరూ తిరిగే వారి వివరాలు కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫొటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలవద్ద వికలాంగులు, వృద్ధుల కొరకు ర్యాంపులతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలన్నారు. ఒక కుటుంబం ఒకే ఇంటిలో ఉండే వారందరు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఓట్లు ఉండేటట్లు జాబితా తయారు చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియపై బూత్‌స్థాయి అధికారుల విధులు, బాధ్యతలు, ఫొటో ఎలక్టోరల్ రోల్స్ 2వ ఎస్ఎస్ఆర్ 2023పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అదనపుకలెక్టర్ అపూర్వచౌహాన్, శిక్షకులు నరేష్, తిమ్మారెడ్డి, సూపరింటెండెంట్‌వరలక్ష్మి, తహసిల్దార్లు, డిప్యూటి తహసిల్దార్‌లు, డేటి ఎంట్రీ ఆపరేటర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



హాజరైన అధికారులు

# నిజ నిర్ధారణ చేసుకొని వార్తలు రాయడం అవసరం...

- మనమందరం నిత్య విద్యార్థులమే...
- మనల్ని మనం ప్రతి రోజు నవీకరించుకోవాలి
- పీఐబీ వర్క్ షాపులో నాగర్‌కర్నూల్ జిల్లా పాలనాధికారి పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జులై 19 ప్రభాతవార్త:** మనమందరం నిత్య విద్యార్థులమే, ప్రతీ రోజు నిరంతరం మనం ఏదో ఒక విషయం నేర్చుకుంటూనే ఉన్నాం. మరీ ముఖ్యంగా జర్నలిజంలో నిరంతరం మనల్ని మనం నవీకరించుకోవాలని నాగర్‌కర్నూల్ జిల్లా పాలనాధికారి పి.ఉదయ్‌కుమార్ అన్నారు. స్థానిక హిమాలయ హోటల్‌లో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్–వర్క్‌షాప్‌లో ముఖ్య అతిథిగా జిల్లా పాలానాధికారి పి.ఉదయ్‌కుమార్, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో శృతి పాటిల్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా పాలానాధికారి మాట్లాడుతూ పీఐబీ లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్క్ షాపులను నిర్వహిస్తోందని, ఇందుకు పీఐబీ బృందాన్ని అభినందిస్తున్నాను. ఇంతకు ముందు ఐదు, పదేళ్ల క్రితం ఫేక్ న్యూస్, నిరాధార వార్తలు లేవు కానీ ఇప్పుడు ఏదీ నిజమో, ఏదీ అబద్దమో నిజ నిర్ధారణ చేసుకొని వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉందన్నారు. జర్నలిస్టులు ఒక మంచి ఆర్టికల్ రాయాలంటే కాస్త పరిశోధన చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో తప్పుడు కథనాల వల్ల లేదంటే ఫోటోల వల్ల లా అండ్ ఆర్డర్ పరిస్థితులు రావడం జరిగిందని, కర్ఫ్యూ విధించడం కూడా మనం చూశామన్నారు. కేవలం ప్రింట్, ఎలక్ట్రానిక్ కాకుండా మొబైల్ ద్వారా వార్తలు సేకరించి రాస్తున్న జర్నలిస్టులు ఎందరో ఉన్నారన్నారు. డేటా అన్నది కీలక పాత్ర పోషిస్తుందని, డేటా వెరిఫికేన్ చాలా ముఖ్యం. ప్రింట్ మీడియా నుంచి ఎలక్ట్రానిక్ మీడియా తర్వాత నేడు ఇంటర్నెట్ వినియోగం పెరిగిన తరుణంలో వేగంగా ఖచ్చితమైన వార్తలను అందించాల్సిన కర్తవ్యం మీడియాపై ఉందని, అదే సమయంలో వాటి సోర్స్‌ను చూడటం కూడా క్లిష్టతరమైందన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఫేక్ న్యూస్‌ను కట్టడి చేయడం ముఖ్యం. అందు కోసం ఎన్నికల కమిషన్‌ను కూడా జిల్లా స్థాయిలో సామాజిక మాధ్యమ సెల్‌ను ఏర్పాటు చేయాలని సూచించింది. ప్రస్తుత కాలంలో సాంకేతికత పదింతలు వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మనల్ని మనం నవీకరించుకొని ముందుకు వెళ్లాలని, వర్క్ షాప్‌లో పాల్గొన్న జర్నలిస్టు మిత్రులందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పీఐబీ డిప్యూటీ డైరెక్టర్ మానస్ కృష్ణకాంత్, జగదీప్‌బాబు, బాలకృష్ణ, శ్రీరాము, సీతరాంనాయక్ తదితరులు ఉన్నారు.



పీఐబీ వర్క్ షాపును ప్రారంభిస్తున్న నాగర్‌కర్నూల్ జిల్లా పాలానధికారి పి.ఉదయ్‌కుమార్




మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా పాలానధికారి పి.ఉదయ్‌కుమార్

## సీఐ రజితకు సన్మానాల వెల్లువ





**భూత్పూర్,జూలై 19 ప్రభాతవార్త :** బదిలీపై ట్రాన్స్‌కో విజిలెన్స్ సిఐగా వెళ్తున్న ఇక్కడి పిఎస్ సిఐ రజితారెడ్డిని మీడియా బృందంతో పాటు పలువురు నేతలు బుధవారం శాలువాలు, పూలమాలలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.మున్సిపల్ ఛైర్మన్ సత్తూరు బస్వరాజ్‌గౌడ్,ఎంపిపి కదిరెశేఖర్ రెడ్డితో పాటు ముడా డైరెక్టర్లు సత్తూరు చంద్రశేఖర్ గౌడ్, మూస సాయిలు,మున్సిప ల్ కో ఆప్షన్ సభ్యులు అజీజ్, జాకీర్, నాయ కులు సత్తూరు అశోక్‌గౌడ్, బోరింగ్ నర్సింహులు, గద్దం రాములు, గద్దంప్రేమ్, గద్దం యాదయ్య,గద్దం భీమాస్వామి, బజార్ పరశురాం, మాల వెంకటేష్, మండి ఆటో వెంకటయ్యతో పాటు భూత్పూర్ మీడియా మిత్రులు గొదుగు వెంకటయ్య, వెంకటేశ్వర్‌రావు,యాదగిరి, శంకర్ నాయక్, జహంగీర్,సీఐ రజితారెడ్డిని ఘనంగా సత్కరించారు.

## ఇంటింటి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి**

**ఊట్కూర్,జూలై 19 ప్రభాతవార్త :** అవుసలోనిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో భాగంగా యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను రాబోయే తరాలకు కాంగ్రెస్‌పార్టీ చేయబోయే అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి తెలియజేస్తూ ప్రతి గడపకు తిరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మక్తల్ నియోజకవర్గ నేత నారాయ ణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాకి టి శ్రీహరి, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు, పిసిసి అధికార ప్రతినిధి కేశం నాగరాజుగౌడ్‌లు ప్రచా రం చేశారు. కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అవుసలోనిపల్లి గ్రామానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి అందరికి వివరించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ గ్రామానికి 450 ఇళ్లను ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ విధంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా బండి నాగరాజు



**కోయిల్‌కొండ,జూలై 19 ప్రభాతవార్త :** తెలంగాణ యువజన కాంగ్రెస్ నారాయణపేట జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా మండల కేంద్రమైన కోయిలకొండకు చెందిన బండి నాగరాజును ఎంపిక చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు బండి నాగరాజు తెలిపారు. నారాయణపేట జిల్లా తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్‌గా నన్ను నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డికి, మీడియా ఛైర్మన్ నిహార్ నరాలకు, నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క రికి ప్రత్యేక కృతజ్ఞతలు అని ఆయన అన్నారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బండి నాగ రాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యతలు అప్పగించిన వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీకోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సోషల్ మీడియా నేతలు పాల్గొన్నారు.

## 19వ రోజుకు చేరిన నిరవధిక రిలే నిరాహార దీక్షలు..

**ప్రజలగోడు పట్టని ప్రభుత్వం అవసరమా**



**నారాయణపేట ప్రతినిధి,జూలై 19 ప్రభాతవార్త :** చిత్తనూరు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటి ఆధ్వర్యంలో 19వ రోజు కొనసాగుతున్న నిరవధిక రిలే ధర్నాలను ఎక్లాస్‌పూర్ రైతు మండల నాయకులు రాంచంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని సంవత్సరంకిపైగా పోరాటం నడుస్తుంటే మా ఓట్లకు పుట్టిన స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు మా బాధలను ఆవేదనలను పట్టంచుకోకుండా కంపెనీ యాజమాన్యం వైపు నిలబడడం ప్రజలను అవమానించడమే అని తెలిపారు. కంపెనీ వల్ల నష్టం జరిగితే మా కంపెనీకి నేనే తాళం వేస్తానన్న ఎమ్మెల్యే భవిష్యత్తులో అధికారంలో లేకపోతే ఈ కంపెనీ వల్ల జరిగే కష్టనష్టాలను ఎవరు భరించాలని ప్రశ్నించారు. ఇలాంటి ప్రజా ప్రతినిధులను ప్రజలు ఆలోచించి ఎన్నికల్లో తీర్పు చెబుతారని ఇప్పటికైనా ప్రభుత్వాలు ఆలోచించి కంపెనీ రద్దు చేయాలని తెలిపారు. ధర్నాలో చంద్రమ్మ, పి. మురళి, మధు, నరసింహులు, వెంకటయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పటేల్ ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**గద్వాల ప్రతినిధి,జూలై 19 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జడ్పీ ఛైర్‌పర్సన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకకు టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లురవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి శాలువా, పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, గంజిపేట శంకర్, గట్టు కృష్ణమూర్తి, గట్టు కృష్ణ, అమరాయి కృష్ణారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, మల్లెందొడ్డి మద్దిలేటి, జైపాల్‌రెడ్డి, ధరూర్ రవి, ఇమ్మానుయేల్, అప్సర్, ఆలూరు వీరేష్, రవి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీని కేటీఆర్ విమర్శించడం తగదు

**- టీపీసీసీ ఓబిసి రాష్ట్ర వైస్ ఛైర్మెన్ రాజమూరి శ్రీనివాసులు**



**దేవరకద్ర,జూలై 19 ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీని కేటీఆర్ విమర్శించడం తగదని టీపీసీసీ ఓబిసి రాష్ట్ర వైస్ ఛైర్మెన్ రాజమూరి శ్రీనివాసులు అన్నారు.దేవరకద్రలో ఆయన మాట్లాడారు.దేశంలో హరితవిప్లవం తెచ్చి అనేక సాగునీటి ప్రాజెక్టులను నిర్మంచి వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కిందన్నారు.దేశానికి స్వాతంత్రం వచ్చిన కొత్తలో దేశంలో దాదాపు కొన్ని కోట్లమందికి కనీసం తినడానికి తిండిలేని పరిస్థితిలో అప్పటి మన ప్రియతమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి వ్యవసాయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు.నేడు ప్రపంచంలోనే దాదాపు కొన్ని వందల దేశాలకు అహార ధాన్యాలు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగింది అంటే అది కాంగ్రెస్ పార్టీ పుణ్యమని రాజమూరి శ్రీనివాసులు అన్నారు.ఓర్వలేకనే రాహుల్‌గాంధీని కేటీఆర్ విమర్శిస్తున్నారన్నారు.దీనిని టీపీసీసీ ఓబిసి తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## దేవరకద్రలో మొక్కల పంపిణీ



**దేవరకద్ర,జూలై 19 ప్రభాతవార్త:**దేవరక ద్రలో బుధవారం హోమ్ సీడ్ డిస్ట్రిబ్యూషన్ కింద మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యంపీడీఓ శ్రీనివాసులు, యంపీఓ శ్రీనివాస్‌రెడ్డి,ప్లాంటేషన్ సూపర్‌వైజర్ వెంకట్‌రెడ్డి,ఈఓ సీత్యానాయక్,ఏపి ఓ, మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈఓ సీత్యానాయక్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎవరైన మొక్కలు అవసరమైతే స్థానిక గ్రామపంచాయతీ నర్సరి నుండి ఉచితంగా తీసుకెళ్ళాలని సూచించారు.

# ఓటరు నిర్ధారణకు గృహ సందర్శన చేయాలి..

### తుది ఓటరు లిస్టులో తప్పులుండరాదు.. ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్



మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్

**మక్తల్,జూలై 19 ప్రభాతవార్త :** పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బిఎల్‌ఓలకు బుధవారం ఒకరోజు శిక్షణ శిబిరాన్ని ఎన్నికల అధికారి నిర్వహించారు. ఓటర్ నిర్ధారణకు బిఎల్‌ఓలు తప్పనిసరిగా గృహ తనిఖీలు చేయాని ఇదే తుది నివేదిక కావడంతో ఓటరు లిస్టు రూపొందుతుందని మక్తల్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్ అన్నారు. బుధవారం మక్తల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల ఇంఛార్జి కాళప్ప ఆధ్వర్యంలో మండలంలోని 73 మంది బిఎల్‌ఓల ఒకరోజు శిక్షణ శిబిరానికి ఎన్నికల రిటర్నింగ్ అధికారి మయాంక్ మిత్తల్ పాల్గొని ప్రతి బిఎల్‌ఓ ప్రతి ఇంటికి వెళ్లి 6,7,8 ఫారాలను ఖచ్చితంగా పూర్తిచేయాలని వీటి ద్వారానే ఓటరు నిర్ధారణ జరుగుతుందని దీనిలో ఏ మాత్రం తప్పు చేసినా ఎన్నికల సమయంలో లిస్టులో పేరున్న ఓటును వినియోగించుకునే సమయంలో లిస్టులో పేరు లేకపోవడం వల్ల గందరగోళం జరుగుతుందని మీరు తయారు చేసిన ఓటరు లిస్టు కేంద్ర ఎన్నికల కమిషన్ వరకు వెళుతుందని ప్రతి విషయా న్ని క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు నిర్ధారణ సమయంలో అనుమానాలు ఉంటే అధికారులను సంప్రదించి ఓటరు లిస్టులో నమోదు తొలగింపు మార్పు, చేర్పులు ఖచ్చితంగా ఇవ్వాలన్నారు. అనంతరం మక్తల్ పట్టణ కేంద్రంలో ఉన్న బాలికల పాఠశాలలో నాలుగు పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ తిరుపతయ్య, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు జూనియర్ అసిస్టెంట్లు, విఆర్‌ఎలు పాల్గొన్నారు.

### దగా పడ్డ విద్యార్థి మార్పు కోసం నిర్వహించే

## బహిరంగ సభను విజయవంతం చేద్దాం...



గోడ పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

**వెల్దండ, జూలై 19 ప్రభాతవార్త:**ఏబీవీపీ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో ఆగస్టు 1న నిర్వహించే దగా పడ్డ విద్యార్థి మార్పు కోసం మహా ఉద్యమ బహిరంగ సభను విజయవంతం చేయాలని పాలమూరు నగర కార్యదర్శి మహేష్ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, నగర కార్యదర్శి ఉమేష్, పలు కళాశాలల విద్యార్థులతో కలిసి గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేసి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజన వసతి కల్పించాలన్నారు. సభకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయ కులు చరణ్, నవీన్, భిక్షపతి తదితరులు ఉన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై చలో కలెక్టర్



భిక్షాటన చేస్తున్న పంచాయతీ కార్మికులు

**కల్వకుర్తి, జూలై 19 ప్రభాతవార్త:**గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారానికి 14వ రోజుకు చేరుకుంది. గ్రామ పంచాయతీ కార్మికులు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. కార్మికులకు మద్దతుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సంఘీభావం తెలిపి కార్మికులు ఎంపీడీఓ ఆంజనేయులు, ఎంపీఓ దేవేందర్‌ల వద్ద భిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహించి పట్టణంలో భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఆంజనేయులు మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయకర్‌రావు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కంటే మన రాష్ట్రంలోనే పంచాయతీ కార్మికులకు వేతనాలను అధికంగా అందిస్తామని అనడం హస్యస్పదంగా ఉందన్నారు. మన రాష్ట్రంలో ఇచ్చే వేతనాల్లో ఇద్దరు పంచుకుంటున్నారనే విషయాన్ని మంత్రి గుర్తించాలన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 21న నిర్వహించే చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మికులు మహేష్, శంకర్, పరుశరాములు, కృష్ణయ్య, బాలమైసయ్య, సాయమ్మ తదితరులు ఉన్నారు.

### ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన

## విద్యార్థులకు నగదు ప్రొత్సాహకం...



**కల్వకుర్తి, జూలై 19 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన 5 మంది విద్యార్థులకు మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున రూ.10వేల ఆర్థిక సహయాన్ని అందించినట్లు మిత్ర ఫౌండేషన్ అధ్యక్షులు చంద్రకాంతరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నారని, ప్రభుత్వం కల్పించే వసతులను, సదుపాయాలను వినియోగించుకొని ఉన్నతంగా రాణించాలన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ఫౌండేషన్ తరుపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్‌రెడ్డి, అధ్యాపకులు సదానందంగౌడ్, రాజేష్, శ్రీనివాసులు, మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సీఐ సోమ నర్సయ్యకు ఘన సన్మానం



**వెల్దండ,జూలై19 ప్రభాతవార్త:**పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన సోమ నర్సయ్యను సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్, యాదవ సంఘం అధ్యక్షులు జక్కుల చిన్న జంగయ్యయాదవ్‌లు శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో జక్కుల కృష్ణయ్య, మీసాల అంజయ్య, శ్రీనివాస్‌యాదవ్, అంజియాదవ్, శ్రీశైలం, కొండలు, రాంకోటి రవీందర్, కొండయ్య, మల్లేష్, నిజాముద్దీన్ తదితరులు ఉన్నారు.

## నేటినుంచి రైతు సమన్వయ సమావేశాలు

**రైతు సమన్వయ కమిటి అధ్యక్షుడు నర్సింహులుగౌడ్**

**భూత్పూర్,జూలై19 ప్రభాతవార్త:**భూత్పూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఈనెల 20 నుంచి 26 వరకు వారం రోజులపాటు ఆయా గ్రామాల రైతు వేదికల వద్ద రైతు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు మండల రైతు సమన్వయ కమిటి, రైతుబంధు అధ్యక్షుడు కొత్తమొల్గర నర్సింహులుగౌడ్ తెలిపారు. 20న కరివెన, 21న తాటికొండ, 22న వెలికిచర్ల, 24న మద్దిగట్ల, 25న అన్నాసాగర్, 26న భూత్పూర్‌లలో విస్తృతంగా రైతు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయా గ్రామాల రైతు వేదికల సమావేశ మందిరాల్లో జరిగే ఈ రైతు సమావేశాలకు మండల పరిషత్, మున్సిపల్ ఛైర్మన్లు, సింగిల్ విండో అధ్యక్షులు, రైతుబంధు సభ్యులు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్థానిక ప్రజా ప్రతినిధులు విధిగా పాల్గొనాలని నర్సింహులుగౌడ్ కోరారు.

## అద్వానంగా మారిన రోడ్ల పరిస్థితి

**అలంపూర్, జూలై 19 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు గుంతలు పడి అద్వానంగా మారాయని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మానవపాడు మండలం చెన్నిపాడు గ్రామం పోతులపాడు నుండి మానవపాడు వెళ్లే రోడ్డు దుస్థితి దయనీయంగా మారిందని ప్రజలు తెలిపారు. ఈ రోడ్డుపై వెళ్తున్న ఆటో గుంతల ముందు చక్రం విరిగిపోయిందని ఆటో డ్రైవర్ వాపోయాడు. మట్టిరోడ్లు మరమ్మతులు చేసి గుంతలు లేకుండా సరిచేయాలని గ్రామీణ ప్రాంత ప్రజలు తెలిపారు.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**తపస్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**



**చిన్నచింతకుంట, జూలై 19 ప్రభాతవార్త :** పెండింగ్ సమస్యల పరిష్కారానికి తపస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపట్టనున్నట్లు తపస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బండర్‌పల్లి గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని పిఆర్‌సి కమిటిని నియమించాలన్నారు. అదే విధంగా పండిట్, పీఈటీల పోస్ట్ అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ స మస్యల పరిష్కారానికి తపస్ ఆధ్వర్యంలో జూలై 25న మండల స్థాయిలో జూలై 31న డివిజన్ స్థాయిలో, ఆగస్టు 5న జిల్లా స్థాయిలో ధర్నాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఆగస్టు 19న ఇందిరాపార్కు వద్ద ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేస్తూ మహాధర్నా ఉంటుందని తపస్ నాయకులు తెలిపారు.

## పాఠశాలలో పోలీస్ కళాబృందం అవగాహన..

**ఊట్కూర్,జూలై 19 ప్రభాతవార్త :** సురక్షా పోలీస్ కళాబృందం నారాయణపేట జిల్లా ఆధ్వర్యంలో నేడు బిజ్వార్ ఉన్నత పాఠశాలలో సామాజిక అవగాహన కార్యక్రమం ఎన్. సురేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించాలని పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం ఆనంద్ తెలిపారు. నేటి సమాజంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు అయిన లైంగిక వేధింపులు, బాల్య వివాహాలు, జోగినీ వ్యవస్థ, వరకట్నం, మూఢనమ్మకాలు, సైబర్ నేరాలు,అంటరానితనం మొదలగు సామాజిక అంశాలపై పాటలతో,ఉదాహరణలతో అలరించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ బృందంలో జోగినీ వ్యవస్థపై పోరాడుతున్న హాజమ్మ కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జి హెచ్‌ఎం ఆనంద్, ఉపాధ్యాయులు మోహన్‌రావు, రవి, విజయలక్ష్మి, మహేష్ పాల్గొన్నారు.



## కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

**నష్టపోయిన పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించాలి**



**గద్వాల ప్రతినిధి,జూలై 19 ప్రభాతవార్త :** నడిగడ్డ ప్రాంతంలో ఎర్రతెగులు సోకి నష్టపోయిన సీడు పత్తి రైతులకు నష్టపరిహారం చెల్లించి ఇతర సమస్యలు పరిష్కారం కోరుతూ జిల్లాకలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ధర్నాలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్రకార్యదర్శి తీగల సాగర్, జిల్లా అధ్యక్షులు జీకె ఈదన్న, ఉపాధ్యక్షులు వివి నరసింహా, టి.తిమ్మప్ప, శివన్న, మల్దకల్ రాజు, బుచ్చన్న, సామేలు పాల్గొన్నారు.

## అధిక శ్రావణమాస పూజలు ప్రారంభం



**మక్తల్,జూలై 19 ప్రభాతవార్త :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అధిక శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని 33 రోజుల పాటు పారాయణం నిర్వహించనున్నట్లు జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘ అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, జిల్లా కోశాధికారి అగ్గర్‌రేఖ తెలిపారు. ఈ సంవత్సరం అధిక శ్రావణమాసం రావడంతో 44 రోజుల పాటు విష్ణు పారాయణం, అమ్మవారి పారాయణం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కొత్త విజయ, బొరిశెట్టి పద్మ, సరళ, సుజాత, దేవి, ఉమ, కల్పన, పొర్ల పద్మ పాల్గొన్నారు.

## కోయిల్‌సాగర్‌లో పెరుగుతున్న నీటిమట్టం



**దేవరకద్ర,జూలై 19 ప్రభాతవార్త:** జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో రోజురోజుకు నీటిమట్టం పెరుగుతుంది. తీలేర్ పంప్‌హౌజ్ నుండి 1 మోటర్ ద్వారా బుధవారం కృష్ణ జలాలను కోయిల్‌సాగర్‌కు తరలించారు.దీంతో కోయిల్‌సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు పెడుతుంది.బుధవారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో నీటిమట్టం 14.9 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ఇంకా 17.6 ఫీట్ల మేర నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు షెట్టర్లను తెరుస్తారు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది. ప్రాజెక్టును చూడటానికి వచ్చే పర్యాటకుల సంఖ్య కూడ క్రమేపి పెరుతుంది.

## బడుగు, బలహీన వర్గాలకు అండగా డీఎన్ఆర్....



**ఊర్కొండ,జూలై 19 ప్రభాతవార్త:**బడుగు, బలహీన వర్గాలకు ధ్యాప నికిల్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని డీఎన్ఆర్ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామానికి చెందిన కప్పెర చంద్రమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతురాలి కుటుంబాన్ని డీఎన్ఆర్ యువసేన సభ్యులు పరామర్శించి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాధారం గ్రామ సర్పంచ్ ధ్యాప నికిల్‌రెడ్డి సమకూర్చిన రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందించి మృతురాలి కుటుంబానికి అండగా నిలుస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## రూ.2లక్షల ఎల్ఓసీ చెక్కు అందజేత...



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూలై 19 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ మునిసిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామానికి చెందిన రాణి కిడ్నీ, షుగర్ వ్యాధితో బాధపడుతూ మెరుగైన వైద్య సేవలు చేయించుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో సమస్యను ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే రాణి మెరుగైన వైద్య కోసం రూ.2లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. బుధవారం బాధితురాలి కుటుంబ సభ్యులకు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఎల్ఓసీ చెక్కును అందించారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

## గద్వాలలో వేడెక్కిస్తున్న రాజకీయ మార్పులు

**గద్వాల ప్రతినిధి, జూలై 19 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో వేడెక్కిస్తున్న రాజకీయ మార్పులు, వివరాల్లోకి వెళితే జిల్లా కేంద్రంలో పలువురు నాయకులు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపిస్తున్నారు. నేడోరేపో ఢిల్లీ పెద్ద ఆశీర్వాదంకై సమాయత్తమవుతున్నారు. ముఖ్యంగా గట్టు ఉప్పరి సోదరులు, ధనలక్ష్మి క్రిష్ణమూర్తి, బండ్ల సోదరులు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ బండ్ల లక్ష్మిదేవి, చంద్రశేఖర్‌రెడ్డి, అమరవాయి క్రిష్ణారెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య, వారి అనుచరులతో కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమవుతున్నారు.

## యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కమిటిలో చేరిక




**మక్తల్,జూలై 19 ప్రభాతవార్త :**నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కమిటిలో, వివిధ మండల అధ్యక్షులుగా వారి వారి ప్రతిభ ఆధారంగా రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి ఆదేశాల మేరకు ఎంపిక చేసినట్లు యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి నారాయణపేట జిల్లా ఇంఛార్జి కొర్ర రాంసింగ్‌నాయక్ తెలిపారు. కమిటీలను మక్తల్ కాంగ్రెస్ కార్యాలయంలో నియోజకవర్గ అధ్యక్షులు తులసిరాజు యాదవ్, ఉపాధ్యక్షులు గుంతలి రవిలతో కలిసి నూతన కమిటిని ప్రకటించారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా వేణగోపాల్‌గౌడ్‌ను, అదేవిధంగా కార్యదర్శులుగా బాసిత్‌ఖాన్,రామన్‌గౌడ్, గద్దం శ్రీకాంత్, ప్రకాష్‌రెడ్డి, బోయపాటి నర్సింహ, నరేష్, మాసముల్ల నర్సింహలను అదేవిధంగా మక్తల్ మండల అధ్యక్షులుగా కల్లూరి గోవర్దన్, మాగనూరు ఆనంద్, ఉట్కూర్‌కు చెందిన కొక్కులింగ, కృష్ణ, సురేష్, ఆత్మకూర్ కుమ్మరి రాజు, అమరచింత సంగెపాక శ్యామ్‌లను ప్రకటించారు.

# కాంగ్రెస్ పార్టీ గతంలోనే 24 గంటలు రైతులకు ఇచ్చింది

## కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ : కాంగ్రెస్ పార్టీ నాయకులు


విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల, జులై 19 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోనే రైతులకు 24 గంటల కరెంటు ఇచ్చిందని అదే విధంగా కొత్త సబ్ స్టేషన్లను కూడా నిర్మాణాలను చేపట్టిందని రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తుందని అధికార పార్టీ ప్రభుత్వ ఎమ్మెల్యే అబ్రహాంకు చిత్తశుద్ధి ఉంటే అన్ని సబ్‌స్టేషన్లలో 24 గంటల పాటు కరెంటు రైతులకు సరఫరా అవుతుందో లేదో నిరూపించగలరా అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రుక్మానందరెడ్డి, నాయకులు రామచంద్రారెడ్డి, జైపాల్‌రెడ్డిలు మండిపడ్డారు. బుధవారం ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ అలంపూర్ అధికార పార్టీ ఎమ్మెల్యే రెండు రోజులుగా రైతు వేదికల దగ్గర సమావేశాలు పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకుడు రేవంత్‌రెడ్డిపై అసత్య ప్రచారం చేస్తున్నారని నిజానికి సబ్ స్టేషన్ల దగ్గరకు వెళ్లి లాంగ్ బుక్కులు చూస్తే ప్రభుత్వం రైతులకు ఎన్ని గంటలు కరెంటు ఇస్తున్నారో రైతులకు చెప్పాలని అన్నారు. అలంపూర్ నియోజకవర్గంలో రైతులు లో ఓల్టేజి వల్ల మోటార్లు కాలిపోతూ కరెంటు స్తంభాలు లేక ప్రమాదాలు జరిగి చనిపోతుంటే ఇవన్ని మీకు పట్టనట్లు కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. అదేవిధంగా వడ్డేపల్లి మండలంలో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం పూర్తి చేయలేదని నడిగడ్డలో నెట్టెంపాడు ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వంలో 90శాతం పూర్తి చేసిన కెసిఆర్ అధికాంలోకి వచ్చాక వచ్చి తొమ్మిదేళ్లు దాటుతున్న పదిశాతం పనులు కూడా పూర్తి చేయడం లేదని అలాగే ఇటిక్యాల మండలంలో నెట్టెంపాడు ప్రాజెక్టు కింద 99.106 ప్యాకేజీ పనులు పూర్తి చేసి రైతులను ఆదుకునేందుకు పని చేయాలని ప్రభుత్వానికి హితవు పలికారు. అంతేకాక జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పటేల్ ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, రాజ్ కుమార్, అల్లా బకాష్, హుస్సేన్, శేఖర్, వెంకటేష్ పాల్గొన్నారు.

# పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

## ■ పాత పెన్షన్ సాధనే లక్ష్యం : టిఎస్‌సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి




పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జులై 19 ప్రభాతవార్త:** టిఎస్‌సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో జడ్చర్లలోని వివిధ శాఖల్లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, వ్యవసాయ అధికారుల కార్యాలయం, మున్సిపాలిటి కార్యాలయం, ఏరియా ఆసుపత్రి, రిజిస్ట్రేషన్ కార్యాలయం, ఉద్యోగులతో కలిసి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టిఎస్‌సిపిఎస్ఇయు జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా టిఎస్‌సిపిఎస్ఇయు రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ ఆధ్వర్యంలో ఈనెల 16న జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నుండి పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర ప్రారంభమై రాష్ట్రంలోని 33 జిల్లాలను కలుపుతూ మహబూబ్‌నగర్ జిల్లాలోకి జులై 30న ప్రవేశిస్తుందని, ఈ రథయాత్రలో ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పాత పెన్షన్ సాధించుకోవాలని తెలిపారు. సిపిఎస్ రద్దు అనేది ఉద్యమం ద్వారానే ఫలిస్తుందని అందుకే ఆగస్టు 12న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని కూడా టీఎస్‌సీపీఎస్ ఈయు పిలుపునిచ్చిందని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర కల్చరల్ సెక్రెటరీ సూరగొని నరేష్‌గౌడ్, జిల్లా కోశాధికారి రాఘవేంద్ర, ఉద్యోగులు, గోపినాథ్, వెంకటేశ్వరి, గౌసియాబేగం, భాగ్యలక్ష్మి, తిరుపతయ్య, రవిశంకర్, శంషుద్దిన్, అశోక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మైనార్టీ కాలనీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీ వాసుల గొప్ప విజయం

## ●జస్టిస్ చంద్రకుమార్, హైకోర్టు రిటైర్డ్ జడ్జి



ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఐ(ఎంఎల్) నాయకులు, కాలనీ వాసులు

**నారాయణపేట ప్రతినిధి, జులై 19 ప్రభాతవార్త:** నారాయణపేట మైనార్టీ కాలనీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీ వాసులకు గృహలక్ష్మి పథకంను మంజూరు చేయాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ (మటన్ మార్కెట్) నుండి సత్యనారాయణ చౌరస్తా, (మెట్రోగార్డెన్) వరకు అరుణోదయ కళాకారుల డప్పుల దరువుతో, వర్షం వచ్చినా లెక్క చేయకుండా వర్షంలో కూడా భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్న లబ్ధిదారులు, మెట్రో గార్డెన్ ఫంక్షన్ హాలులో బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కె. కాశినాథ్ సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగాహాజరై మాట్లాడుతూ నారాయణపేట పట్టణానికి చెందిన నిరుపేదలు, కడు బీదరికం అనుభవిస్తున్న కుటుంబాలు, ఇల్లు నిర్మించుకొనుటకు ఇంటిస్థలం లేక కిరాయి రూములలో తమ జీవనం కొనసాగిస్తున్నారు. ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్న పేదల పేరుమీద ప్రభుత్వం భూ యజమానుల నుండి అతితక్కువ ధరకు సేకరించి ఫైల్ నంబర్ బి/380/1998 ద్వారాసర్వే నం. 67 (మైనార్టీ కాలని) 500ల మందికి ఫైల్ నంబర్ బి/1279/2007 ద్వారా సర్వే నం. 48లో (చిట్టెం నర్సిరెడ్డి కాలనీ)లో 508 మందికి, ఉట్కూర్ మండలం, వల్లంపల్లి శివారులో గల భూమిని లేఅవుట్ చేసి పట్టా సర్టిఫికెట్‌ను లబ్దిదారులకు ప్రభుత్వం పంపిణీ చేసింది.మైనార్టీ కాలనీ పేదలకు 2005 సంవత్సరంలో పట్టణ గృహ నిర్మాణం పథకం కింద చిట్టెం నర్సిరెడ్డికాలనీ వాసులకు 2008 సంవత్సరంలో ఇందిరమ్మ, ఇంటి నిర్మాణం పథకం ఫేస్ 1 కింద ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేసింది. రెండు కాలనీలో ఇండ్లను ప్రభుత్వం నిర్మాణం ప్రారంభించింది. రోడ్డు, కరెంటు లైన్, నీటిబోరు వేశారు. కానీ ఇండ్ల నిర్మాణం అసం పూర్తిగా చేశారు. పూర్తిస్థాయిలో నిర్మాణం చేయలేదు. పట్టాదారు అక్కడికి వెళ్లిన జీవనం కొనసాగించే పరిస్థితి లేదు. నేటికి మైనార్టీ కాలనీలు శిథిలావస్థలో ఉన్నా ఇండ్లు దర్శనమిస్తాయి. చిట్టెం నర్సిరెడ్డి కాలనీలో ప్రభుత్వం హుటాహుటిన నిర్మాణాలను కూల్చివేసింది. కానీ ప్రభుత్వానికి లబ్దిదారులు (పట్టాదారులు) తమవాటా మొత్తం రూపాయలను అప్పులు చేసి మరీ అప్పుడే చెల్లించారు. అంతలోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కొనసాగింది. తెలంగాణ ఏర్పాటైతే మన నిధులు మనకు వస్తాయని అన్నారు. బ్రహ్మాండంగా పేదలందరికి డబుల్ బెడ్‌రూం నిర్మించుకోవచ్చున్నారు. కెసిఆర్ అనగానే పార్టీ పట్టణ కార్యదర్శి పేదలందరు సంబరపడిపోయారు. నిజంగానే డబుల్ బెడ్ రూం ఇండ్లు మాకు వస్తాయనుకున్నారు. ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఏర్పడింది.10 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉత్సవాలు జరుపుకుంటుంది.పేదోడి సొంతింటి కల నెరవేరలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన ఇంటి జాగాలను తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి పేరుతో జాగాలను ఖాళీ చేయమని నోటీసులు ప్రజాపంథా పార్టీ పట్టణ నాయకులు ఇచ్చింది. నిలువ నీడలేని పేదలను నడిరోడ్డు మీద పడేయడానికి కుట్ర పన్నింది. దీనిని పసిగట్టిన పేదలు, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసిల్దార్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు కలిసి అనేక దశలుగా విన్నవించడం జరిగిందని అన్నారు. హైకోర్టు న్యాయవాది నంబి కృష్ణ మాట్లాడుతూ మా ప్లాట్లు మాకు దక్కాలని, మాకు న్యాయం కావాలని11 రోజులుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రిలే దీక్షలు చేశారు. అధికారులు ప్రభుత్వపెద్దలు న్యాయం చేయలేదు. కనీసం స్పందించలేదు.దిక్కులోచని స్థితిలో పేదలు హైకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. రెక్కలు ముక్కలు చేసి రూపాయి రూపాయి జమచేసి తమ వాటాను చెల్లించి దక్కించుకున్న కష్టార్జిత ప్లాట్లు తమకు దక్కాలని రక్షించుకోవాలని తీవ్రమైన పోరాటం చేశారన్నారు. హైకోర్టులో ప్రభుత్వం పట్టాదారులకు వ్యతిరకంగా తమ వాదన వినిపించింది. అనేక తప్పుడు కేసులు వేసింది. అన్నింటిని పరిశీలించిన హైకోర్టు ప్రభుత్వం పట్టాదారులకు వ్యతిరేకంగా వేసిన అన్ని రకాల తప్పుడు కేసులను పూర్తిగా కొట్టివేస్తూ 5.6.2023నాడు పేద ప్రజలకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కావున సొంత జగా ఉన్న పేదవాళ్లందరికి ఇంటి నిర్మాణం కోసం 3 లక్షలు రూపాయలు ఇస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించింది. నారాయణపేట జిల్లా కేంద్రంలో మైనార్టీ కాలనీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీలో పేదలందరికి డబుల్ బెడ్‌రూంలు నిర్మించి ఇవ్వాలని గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని అన్నారు. 1100 మందికి కాదు నారాయణపేట టౌన్‌లో చాలామంది ఇల్లు లేని నిరుపేదలు ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది. వారందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లను మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్),ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ, ప్రజాపంథా రాష్ట్ర నాయకులు ఎం. హన్మేష్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బి.రాము, ఎం.కాలేశ్వర్, న్యాయవాది నారాయణపేట, ప్రజాపంథా జిల్లా నాయకులు యాదగిరి, సలీం,బి. రాము, విజయలక్ష్మి,సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా పట్టణ కార్యదర్శి కెంచె నారాయణ, మైనార్టీ కాలనీ సాధన సమితి అధ్యక్షులు సాదిక్, ప్రజాపంథా టౌన్ సహాయ కార్యదర్శి ఆంజనేయులు, టౌన్ నాయకులు శివాజీ, రామకృష్ణ, మైనార్టీ, చిట్టెం నర్సిరెడ్డి కాలనీల సాధన సమితి నాయకులు సలీం, ఐఎఫ్‌టియు జిల్లాఅధ్యక్షుడు కిరణ్, కార్యదర్శి బి.నరసింహ, అరుణోదయ రాష్ట్ర కార్యదర్శి కృష్ణ, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ పాల్గొన్నారు.


కార్యక్రమానికి హాజరైన కాలనీ వాసులు

### సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ రికవరీ

**మక్తల్, జులై 19 ప్రభాతవార్త:** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జక్లేర్ గ్రామానికి చెందిన ఎండి మహబూబ్ అనే వ్యక్తి తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. మక్తల్ పోలీసుల సహాయంతో సీఈఐఆర్ నూతన పోర్టల్‌లో దరఖాస్తు చేయగా పోలీసులు ఐటి కోర్‌టీం సహాయంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ రికవరీ చేశారు. మక్తల్ ఎస్సై 2 ఆచారి, హెడ్ కానిస్టేబుల్ బాలరాజు బాధితునికి బుధవారం మొబైల్ ఫోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై 2 ఆచారి మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్‌ఫోన్ దొంగిలించబడిన,పోగొట్టుకున్న సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆ నంబర్‌ను వెబ్‌సైట్‌లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్‌ను పట్టుకోవడం జరుగుతుందని ప్రజలు సీఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఆల్బెండలోజ్ మాత్రలను వేసుకోవాలి


జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు

**ఇటిక్యాల, జులై 19 ప్రభాతవార్త :** పిల్లల ఎదుగుదలకు హాని కలిగించే నులిపురుగుల నివారణ కోసం 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు గురువారం చేపట్టే కార్యక్రమం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలని వైద్య సిబ్బంది వివరించారు. గురువారం జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తుండగా బుధవారం మండల పరిధిలోని 9 ఆరోగ్య ఉప కేంద్రాలలో ఎఎన్ఎంలు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవంపై ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు.

# నులిపురుగులు వల్లే పిల్లల్లో అనారోగ్య సమస్యలు

## ■భూత్పూర్ పిహెచ్‌సి ఎంఓ డా. మొహ్మద్ అబ్దుల్ రబ్

**భూత్పూర్, జులై 19 ప్రభాతవార్త:** పిల్లల్లో నులిపురుగులుండడంతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని భూత్పూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, మెడికల్ ఆఫీసర్ డా. మొహ్మద్ అబ్దుల్ రబ్ అన్నారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో ముఖ్యంగా విద్యార్థుల్లో మంద బుద్ధి, ఆకలి మందగించడం తరచు అనారోగ్యం పాలవడం వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. ఈ నెల 20న జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్,ఇంఛార్జిలతో ఏర్పాటైన నులిపురుగుల అవగాహన సదస్సులో ఎంఓ డా.రబ్ మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల బెడదను తొలగించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించాలని సూచించారు. 1 నుండి రెండేళ్లలోపు పిల్లలకు సగం మాత్ర, రెండు నుండి 19 ఏళ్ల లోపు పిల్లలకు ఒక నిండుమాత్ర మింగించాలని, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయంలో చొరవ చూపాలని కోరారు.


ర్యాలీ నిర్వహిస్తున్న పిహెచ్‌సి వైద్యాధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎంఓ డా. మొహ్మద్ అబ్దుల్ రబ్

అంతకు ముందు పిహెచ్‌సి ఉద్యోగులు, సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బొర్రరామయ్య, ఎంఈఓ నాగయ్య, సిఆర్పీలు ఇక్రమ్, ఠాగూర్, కిశోర్, హెల్త్ అసిస్టెంట్స్ లలిత, వెంకట్ నర్సమ్మ, ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి

◆విపత్కర పరిస్థితుల్లో డయల్ 100ను సంప్రదించాలి
◆పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360
◆మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై19, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా లో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నందునా జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాద తలెత్తకుండా పోలీస్ వాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అధికారులను ఎస్పీ నరసింహ ఆదేశించారు. జిల్లా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,పోలీస్ అధికారులు సిబ్బంది తగిన ఏర్పాట్లతో చేపట్టాల్సిన చర్యల గురించి పలు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే ప్రజలు గ్రామాలు, పట్టణాల్లో పాత ఇండ్లు, గుడిసెలలో, శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. వర్షాల దృష్ట్యా 24గంటల పాటు పెట్రో, బ్లూ కోల్ట్స్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తూ ప్రజలను మరింత అప్రమత్తం చేయాలని, వాగు, చెరవు తీర గ్రామాల ప్రజలు తమ పిల్లలు చెరువులు, వాగుల వద్దకు వెళ్లకుండా చూడాలని,నీటి ప్రవాహాలు వచ్చేఅవకాశం ఉన్నందు నా ఆయా ప్రాంతాల్లో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. వర్షాల దృష్ట్యా ఎలాంటి ప్రమాదం ఏర్పడిన ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఎస్పీ సిబ్బందికిసూచించారు. విద్యుత్ స్థంభాలకు దూరంగా ఉండాలని, ఐరన్ స్థంభాలను అస్సలు తాకొద్దన్నారు. భారీ వర్షాల వల్ల ఏదైనా విపత్కర సమస్య వస్తే లోక్ పోలీసులకు లేదా డయల్ 1000 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712659360 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని, తక్షణమే సహాయక రక్షణ చర్యలు చేపడుతారని తెలిపారు.

# ప్రజలకు సేవలందించడంలోనే సంతృప్తి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్
- అదనపు కలెక్టర్ సీతారామారావుకు ఘనంగా వీడ్కోలు



సీతారామారావును సన్మానిస్తున్న కలెక్టర్ రవినాయక్, అధికారులు, సిబ్బంది

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై19, ప్రభాతవార్త:** ప్రజలకు సేవలందించడంలోనే ఉద్యోగులకు సంతృప్తి కలుగుతుందని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవినాయక్ అన్నారు. 3సంవత్సరాల 4 నెలలపాటు జిల్లాలో రెవెన్యూ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి బదిలీపై ఆసీఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ వెళ్తున్న కొలనుపాక సీతారామారావు వీడ్కోలు సమావేశాన్ని బుధవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఉద్యోగులు ఆయా ప్రాంతాల్లో పని చేసినప్పుడు వారు చేసిన పనులకు అభినందనగా ఒక సన్మానం చేస్తే అది గొప్ప సంతృప్తినిస్తుందన్నారు. అదనపు కలెక్టర్ సీతారామారావు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లా ప్రజలు ఉద్యోగులు మంచి మనస్సున్న వారని జిల్లాలో ఉద్యోగులందరూ కుటుంబ సభ్యుల మాదిరిగా ఉన్నారని అందువల్లే అన్ని పనులు విజయవంతంగా చేసినట్లు చెప్పారు. ఎప్పటికీ అదే ఒరవడి కొనసాగాలన్నారు.నూతనఅదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మోహన్‌రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎలాంటి ఒత్తిడి లేనివిధంగా విధులు నిర్వర్తించాలని,అలాంటి వాతావరణాన్ని మనమే సృష్టించుకోవాలన్నారు. స్పెషల్ కలెక్టర్ విధులు నిర్వహించి మెదక్ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వెళ్తున్న పద్మశ్రీ మాట్లాడుతూ ఉద్యోగ కాలంలో జిల్లా ప్రజలు ఇచ్చిన సహాయసహకారాలకుయ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బదిలీపై వెళ్తున్న సీతారామారావును ఘనంగా సన్మానించారు.

## ఉమ్మడి జిల్లాలో 8 మంది ఎస్సైల బదిలీ

- ఉత్తర్వులు జారీ చేసిన డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై19, ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఎనిమిది మంది ఎస్సైలు బదిలీ అయ్యారు. ఈమేరకు జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు ఎస్సైలు, వారు బదిలీ అయినా స్థానాల వివరాలు.. .పి మహేందర్ అలంపూర్ లో పని చేస్తుండగా నాగర్‌కర్నూల్‌కు బదిలీ అయ్యారు. ఎం రమేశ్ ఉట్కూర్ పీఎస్ నుంచి అలంపూర్ స్టేషన్‌కు, పీ విజయభాస్కర్ మూసాపేట పీఎస్ నుంచి వీఆర్ మహబూబ్‌నగరకు ట్రాన్స్‌ఫర్ అయ్యారు.కే శ్రీనివాసులు శాంతినగర్ పీఎస్ నుంచి మూసాపేట స్టేషన్‌కు, బీ నరేశ్ ఊర్కొండ పీఎస్ నుంచి శాంతినగర్ పీఎస్‌కు, డీ లెనిన్ జడ్చర్ల స్టేషన్‌నుంచి ఊర్కొండ పీఎస్ నాగర్‌కర్నూల్‌కు, వెంకటస్వామి వీఆర్ వనపర్తి నుంచి శ్రీరంగాపూర్ పీఎస్ వనపర్తి జిల్లాకు, వి.జయన్నవీఆర్‌వనపర్తి నుంచి వనపర్తి టౌన్ పీఎస్‌కు బదిలీ అయ్యారు.

## అతిథి అధ్యాపకుల పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై19, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లాలో 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గానూ అతిథి అధ్యాపలకు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానం పలుకుతున్నట్లు మహబూబ్‌నగర్ జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టుల్లో 50శాతం మార్కులు ఉండాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను 24వ తేదీ సాయంత్రం 4గంటలవరకు మహబూబ్‌నగర్ కొత్త కలెక్టరేట్‌లోని రూం నెంబర్ 117లోని జిల్లా ఇంటర్మీయెట్ అధికారి కార్యాలయం సంప్రదించాలని కోరారు.ఎంపిక ప్రక్రియ ఈనెల28న ఉంటుందని,అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతోఉదయం 10గంటల వరకు హాజరుకావాలని కోరారు.

## బీఆర్ఎస్‌కు గద్వాల జెడ్పీ చైర్‌పర్సన్ రాజీనామా..!


జెడ్పీ చైర్‌పర్సన్ సరిత

**గద్వాల ప్రతినిధి, జూలై 19, ప్రభాతవార్త:** గద్వాల రాజకీయాలు మరో మలుపు తిరగనున్నాయి. ఊహాగానాలకు తెరిదించుతూ జెడ్పీ చైర్ పర్సన్ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. బీఆర్ఎస్‌కు గద్వాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరితాతిరుపతయ్య పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.తన నిర్ణయాన్ని అధిష్టానానికి ఫ్యాక్స్ ద్వారా పంపించినట్లు ఆమె వెల్లడించారు.గత కొన్ని రోజులుగా కాంగ్రెస్ పార్టీలో అధిష్టానం, రాష్ట్ర నేతలతో చర్చలు జరుపుతూవచ్చారు. నేడు ఢిల్లీలో ఏఐసీసీ పెద్ద సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతు న్నట్లు సమాచారం. ఈమేరకు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు బుధవారం సాయంత్రం జెడ్పీ చైర్‌పర్సన్ ఇంటి వద్ద కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సీనియర్ ఉపాధ్య క్షుడు మల్లురవి తదితరులు ఉన్నారు.


జెడ్పీ చైర్‌పర్సన్ ఇంట్లో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నట్లు నాయకులు



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు

## ఇంటికి పెద్దకొడుకులా చిట్కుల్ సర్పంచ్

**గుమ్మడిదల, జులై 19, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి నేనున్నానంటూ పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం అందించిన నాయకుడు చిట్కుల్ సర్పంచ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు అని గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామానికి చెందిన మైసయ్య-ప్రమీలమ్మ అన్నారు. వారి కుమారుడు వివాహానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్, కానుకుంట ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన ఏరబొగడ యువకులు

**నాగల్‌గిద్ద, జులై 19, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద పోలీసు ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన విద్య కిరణ్‌రెడ్డిని బుధవారం మండలంలోని ఏరబొగడ గ్రామ యువకులు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సురేష్, యువకులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం

**-15వేల అందచేసిన బిజెపి నేత గోదావరిరెడ్డి**



ఆర్థిక సహాయం అందజేస్తున్న బిజెపి నేత గోదావరి అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జులై 19, ప్రభాతవార్త:** ఉన్నత చదువులను అందుకునేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదావరి అంజిరెడ్డి తన వంతు ఆర్థిక సహాయం అందచేశారు. రామ చంద్రాపురం పట్టణంలో నివశించే డీసిఎం డ్రైవర్ సాబెర్ కుమార్తె ఇంజనీరింగ్‌లో బీటెక్ విద్యను అందుకుంటోంది. చదువుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోడంతో తన వంతుగా 15వేల రూపాయల కళాశాల ఫీజు చెక్కు ద్వార బుధవారం అందించినట్లు గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, అజాజ్, శంకర్ పాల్గన్నారు.

### బిక్షాటన చేసిన పంచాయితీ కార్మికులు



బిక్షాటన చేస్తున్న పంచాయితీ కార్మికుల దృశ్యం

**ఝరాసంగం, జులై 19, ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారంతో 14వ రోజుకు చేరుకుంది. సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం కార్మికు లు బిక్షాటన చేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటి యు మండల అధ్యక్షులు చంద్రన్న, పంచాయితీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సంగన్న, కార్మికులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



బిఆర్ఎస్ బీమా చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**మునిపల్లి, జులై 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీలో క్రీయాశాల సభ్యత్వం కల్గిన మండలంలోని పెద్దలోడి గ్రామానికి చెందిన నర్సింలు ఇటీవల మృతి చెందగా బుధవారం అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ 2లక్షల భీమా చెక్కును అందచేశారు. మృతుడు నర్సింలు నామినికి ఎమ్మెల్యే 2 లక్షల చెక్కును అందించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్‌కుమార్, కంకోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా భీమా చెక్కును అందుకున్న నర్సింలు కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గజ్వేల్‌పై అధికార పార్టీకి సవతి తల్లి ప్రేమ

**-బస్టాండ్‌ను పరిశీలించిన సర్దార్‌ఖాన్**



గజ్వేల్ బస్టాండ్ వద్ద మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

**గజ్వేల్, జులై 19 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి నియోజకవర్గమని చెప్పుకోవడానికే తప్ప దేనికీ పనికిరానిదిగా తయారైందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం గజ్వేల్ బస్టాండ్‌ను పరిశీలించారు. రెండుసార్లు గజ్వేల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సిఎం కెసిఆర్ గత పది సంవత్సరాల నుండి గజ్వేల్‌లో బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వేలాది మంది ప్రయాణీకులతో గజ్వేల్ బస్టాండ్ రద్దీగా ఉంటుందని, మహిళలకు, విద్యార్థులకు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా చూసిచూడనట్లు వ్యవహరించడం సరైందికాదన్నారు. గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా గజ్వేల్ బస్టాండ్ బురదమయంగా తయారైందని, అధికారులు, ప్రజాప్రతినిధులు బస్టాండ్‌ను పట్టించుకొని నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌పై సవతి తల్లి ప్రేమ అనడానికి ఇదే పెద్ద నిదర్శనమని, సిద్దిపేటలో బస్టాండ్ కొన్ని నెలల్లోనే పూర్తి చేశారని గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజలు చాలా బుద్ధిమంతులని రాబోయే రోజుల్లో ఓటు ఆయుధంతో బుద్ధి చెప్తారన్నారు.

### ఇవాస్ ప్రచారకర్తగా జెనీలియా

ఇవాస్‌కి ప్రచారకర్తగా భారతీయ నటి జెనీలియా దేశ్ముఖ్‌ను ఇస్ప్రామా ర్కెట్ నియమించింది. ఆమె ఆకర్షణ, సాపేక్షతతో జెనీలియా ఈ బ్రాండ్ పట్ల యువతతో ఆకర్షణను నింపుతుంది. యువతరంతో లోతైన అనుబంధం ఇవాస్ పరి ధినివిస్తరిస్తుంది. వివేకం గల కొనుగోలుదారులతోమమేకమవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

# వర్షంలోనే కొత్త చెరువు నూతన తూం నిర్మాణ పనులు

**గతంలో నాసిరకంగా నిర్మించడంతో దెబ్బతిన్న వైనం**
**పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్**

**రామాయంపేట,జూలై 19, ప్రభాతవార్త:**
రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త చెరువు నూతన తూము నిర్మాణ పనులు వర్షంలో సైతం జరుగుతున్నాయి. అయితే గతంలో చెరువుకు ఉన్న తూము దెబ్బ తినడంతో స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితెందర్‌గౌడ్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తూము నిర్మాణానికి సంబంధించిన నిధులను మంజూరు చేశారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ కొత్త తూము నిర్మాణ పనులను ప్రారంభించారు. అయితే రెండు రోజులుగా ఎడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాలు గురించి పాఠకులకు తెలిసిందే. వర్షం ప్రారంభమైన మొదటి రోజు పనులు నిలిపివేయగా, బుధవారం నాడు యధావిధిగా నిర్మాణ పనులు సాగుతున్నాయి.వర్షంలో తూము పనులు చేపట్టడం ఎమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో నిర్మించిన తూము నిర్మాణం నాసిరకంగా ఉండటంతో తోందరలోనే కూలిపోయిందన్న విమర్శలున్నాయి. ప్రస్తుతం దాని స్థానంలో కొత్త తూము నిర్మాణం చేపడుతున్నారు. అయితే వర్షంలోనూ తూము నిర్మాణ పనులు సాగుతుండటంతో ఎంత వరకు పటిష్టంగా ఉంటుందో అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. వర్షాలు బాగా పడి కొత్త చెరువు నిండితె కింద ఉన్న నివాస ప్రాంతాలు మునుగుతాయని, తోందరగా తూము నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. అధికారుల పర్యవేక్షణలో నిర్మాణ పనులు జరగాల్సి ఉండగా ఆచరణలో అమలు చేయడం లేదు. నిర్మాణ పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితెం దర్‌గౌడ్, కౌన్సిలర్ చంద్రపు శోభ కొండలరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.





తూమూ నిర్మాణం పనులు జరుగుతున్న దృశ్యం →

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న డ్వాక్రా సంఘాల మహిళలు

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

**బొంబాయి కాలనీలో దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**రామచంద్రాపురం, జులై 19, ప్రభాతవార్త:** మహిళల స్వయం ఉపాధితో పాటు ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో నాబార్డు సహకారంతో ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల గ్రామ దుకాణంను స్థానిక కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభిం ఉత్పత్తులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల స్వయం సహాయం సంఘాలకు వివిధ అంశాల్లో శిక్షణ అందించడంతో పాటు వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెంటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాంక్ లింకేజి ద్వార వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు మహిళా పారిశ్రామిక వేత్తలకు రుణాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కార్య క్రమం లో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం, భార తీ నగర్ కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, నాబార్డ్ జిల్లా మేనేజర్ ఎంవి కృష్ణతేజ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సంకల్ప రథ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

**ఝరాసంగం, జులై 19, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి టిఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర చేరుకుంటున్నందున ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి తరలిరావాలని టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అమృత్‌లు తెలిపారు. ఈ సందర్బంగా మండల కేంద్రమైన ఝరాసంగంలోని టిఎస్ఎంఎస్, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుప్పానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రథ యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమానికి పద్ద సంఖ్యలో ఉపాధ్యాయ, ఉద్యోగులు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో టిఎష్ సిపిఎస్ఈయు మండల నాయకులు వసంత్, కృష్ణ, పాండు, శ్రీనివాస్, నాగరాజ్, సిపిఎస్ ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైశ్య రత్న బాలాజీగుప్త సేవలు చిరస్మరణీయం

**మాజీ ఎమ్మెల్యేలు తూంకుంట నర్సారెడ్డి, ఆర్.విఠల్‌రెడ్డి**



సంతాప సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి

**వర్గల్, జులై 19 (ప్రభాతవార్త):** వైశ్యరత్న, నాచగిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు చిట్టిమిల్ల బాలాజీగుప్త సేవలు చిరస్మరణీయమని గజ్వేల్, రామాయంపేట మాజీ ఎమ్మెల్యేలు తూంకుంట నర్సా రెడ్డి, ఆర్.విఠల్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిగుప్తలు పేర్కొన్నారు. బుధవారం నాచగిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం సమావేశ మందిరంలో బాలాజీగుప్త సంతాప సభను ఆర్యవైశ్య సత్రం ప్రధాన కార్యదర్శి ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ బాలాజీగుప్త అందరివాడుగా నిలిచినట్లు తెలిపారు. నాచగిరి ఆర్య వైశ్య సత్రం అభివృద్ధికి ఆయన వెలకట్టలేని సేవలు అందించారని, వృద్ధాశ్రమాలు, శ్రీ కన్యకా పరమేశ్వరి క్షేత్రం, కర్మకాండ భవనాలు నిర్మించి వైశ్యులతో పాటు వైశ్యేతరులకు సైతం అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆర్యవైశ్య సత్రంలో ప్రతి ఒక్కరికి కడుపునిండా నాణ్యమైన భోజనం పెట్టడంతో పాటు వృద్ధాశ్రమంలో అవకాశం కల్పించి ఉచిత సేవలు అందించిన ఘనత ఆయన దక్కించుకున్నట్లు గుర్తుచేశారు. కాగా అప్పటి ముఖ్యమంత్రి దివంగత రోశయ్య సహకారంతో వృద్ధాశ్రమం, శ్రీ కన్యకా పరమేశ్వరి క్షేత్రం నిర్మించి అందుబాటులోకి తెచ్చినట్లు స్పష్టం చేశారు. బాలాజీగుప్త సేవలను గుర్తించిన వివిధ సంస్థలు డాక్టరేట్, వైశ్య రత్న బిరుదులు ప్రకటించి సత్కరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సత్రం ఉపాధ్యక్షుడు కొమురవెల్లి శంకరయ్యగుప్త, పూర్వ ఏడిఈ కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు పాండురంగంగుప్త, నాచగిరి ఆలయ మాజీ సభ్యుడు సత్యనారాయణగుప్త, వైశ్య సంఘం నేతలు నారాయణగుప్త, పల్లెర్ల రవీందర్‌గుప్త, శ్రీరామ్ రంగయ్యగుప్త, హరినాథ్‌గుప్త, జూలూరి రంగయ్యగుప్త, పొద్దుటూరి పాండురంగంగుప్త, సిద్ధి బిక్షపతిగుప్త, చిట్టిమిల్ల శ్రీనివాస్‌గుప్త, తోట బిక్షపతిగుప్త, అయిత సత్యంగుప్త, దొంతుల సత్యనారాయణగుప్త, వెంకటయ్యగుప్త, కైలాస ప్రభాకర్‌గుప్త, జిల్లా కల్యాణ్‌గుప్త, రామిని రాజుగుప్త, నాయిని యాదగిరి, తోట ముత్యాలు, సుల్తాన్, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

## కాంగ్రెస్ హయాంలోనే రైతులకు కష్టాలు

**కాంగ్రెస్, బీజేపిలు ఎన్ని కుట్రలు చేసిన సాగవు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

**చేర్యాల,జూలై 19, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్,బీజేపి పార్టీలు ఓర్వలేకపోతున్నాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి ఇటీవల మూడు గంటల కరెండు సరిపోతుందన్న చేసిన వ్యాఖ్యలపై బుధవారం మండలంలోని ముస్త్యాల గ్రామంలోని రైతు వేదికలో ముస్త్యాల క్లస్టర్‌కు సంబంధించిన రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే రైతులు కష్టాలు పడ్డారని, సిఎం కేసిఆర్ పరిపాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే ప్రతి పక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు నిండుగా కరెంటు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు.కాంగ్రెస్, బీజేపి నాయకులు ఎన్ని కుట్రలు చేసిన వారి ఆటలు సాగవన్నారు. రైతు సంక్షేమమే కేసిఆర్ లక్ష్యమని, రైతుబంధూ, రైతుభీమ పథకాలతో రైతుల గుండెల్లో కేసిఆర్ నిలిచిపోయాడని అన్నారు. కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలు కరెంటు సరిపోదా అని అనడం, ఉచిత పథకాలపై వ్యంగ్యంగా మాట్లాడటం సరైందికాదన్నారు. మరోసారి కాంగ్రేస్ వస్తే రైతులకు కన్నీళ్ళు, కష్టాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ ఎంపిపి తాండ్ర నవీన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీధర్‌రెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రేపాక నాగేశ్వర్, పిఏసిఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, మూడు మండలాల యూత్ అధ్యక్షులు శివగారి అంజయ్య, ఎఎంసి డైరక్టర్ తాటికొండ సదానందం, వీరన్నపేట సర్పంచ్ కొండపాక బిక్షపతి, టిఆర్ఎస్ నాయకులు ఆకుల రాజేష్ పాల్గొన్నారు.

## పంట పొలాల్లోకి డ్రైనేజీ మురికినీరు

**- నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**
**- తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్**



మురికి కాల్వ ద్వారా పంటపొలాలకు వెళ్తున్న మురికి నీరు

**గుమ్మడిదల, జులై 19, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రం శివారు బొంతపల్లి అనుకొని ఉన్న పలు పంట పొలాలోకి, బొంతపల్లిలోని పలు కాలనీలో పరిశ్రమల కాలుష్య వ్యర్థ జలాలు మురికి నీరు డ్రైనేజీ ద్వారా వచ్చి తాము పంటను పండిం చుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ బొంతపల్లి గ్రామంలోని పలు కాలనీలో అలాగే పలు పరిశ్రమల మురికినీరు, కాలుష్య వ్యర్థ జలాలు డ్రైనేజీ పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం వల్ల సరాసరి తమ పొలాల్లోకి వస్తున్నాయని తద్వారా తాము పంటను పండించుకోలేక నష్టపోతున్నామనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ఇప్పటికే పలుసార్లు అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని లేకుంటే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సమ న్యాయం జరగాలంటే యూనియన్ సివిల్ కోడ్ ఉండాల్సిందే : ఎమ్మెల్యే

**గజ్వేల్, జులై 19 (ప్రభాతవార్త):** దేశ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాల గాలి తెలంగాణతో పాటు ముఖ్యమంత్రి నియోజకవర్గానికి కూడా సోకిందని చెప్పటానికి గజ్వేల్‌లో జరిగిన సంఘటనలే నిదర్శనమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో గత 13 రోజుల క్రితం రెండు వర్గాల ప్రజల మధ్య జరిగిన సంఘర్షణలో గాయపడ్డ కాశమైన సందీప్‌ను పరామర్శించి జైలుకు వెళ్ళిన వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చాలా సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో యూనియన్ సివిల్ కోడ్ అవసరమని చాలా మంది అభిప్రా యపడుతున్నారన్నారు. గజ్వేల్‌లో జరిగిన సంఘర్షణలో ఓ వర్గానికి ఒక న్యాయం మెజారిటీ వర్గ ప్రజలకు మరో న్యాయం జరిగిందని, మెజారిటీ ప్రజలు జైలులో ఉంటే మరో వర్గానికి చెందిన వారికి బెయిల్ దొరకడమేమిటని ప్రశ్నించారు. మెజారిటీ వర్గ ప్రజలను చులకనగా చూడడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జరు గకుండా ఉండాలని, దేశంలో సమ న్యాయం ఉండాలని, కులం, మతం, ప్రాంతాల మీద చట్టం మారకూడదని, యూనియన్ సివిల్ కోడ్ తెచ్చే దిశగా నరేంద్రమోడి నాయ కత్వంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. మతం, కులం పేరుపై ప్రొటక్షన్ తీసుకోవడం అనేది భారత రాజ్యాంగానికి వ్యతిరేకమైన అంశమని, దీనిని భారత ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు కప్పర ప్రసాద్‌రావు, ధరం గురువారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాములు, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్, నాయకులు ఎల్కంటి సురేష్, నందన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు



అత్నూర్‌లో రైతు బీమాకై దరఖాస్తు చేసుకుంటున్న రైతుల దృశ్యం

## రైతు బీమాకు దూరంగా 731 మంది రైతులు

**బీమా చేసుకోవాలని గ్రామాల్లో అవగాహన**

**న్యాల్‌కల్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భీమాను అర్హులైన రైతులందరూ విధిగా భీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య సూచించారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు రైతులు తమకు ఒ గుంట భూమి ఉన్నా ఎలాంటి ఖర్చు లేకుండా రైతు భీమా చేసుకోవచ్చన్నారు. భీమా చేసుకున్న రైతులు మృతి చెందితే ఆ కుటుంబానికి పక్షం రోజుల్లో 5 లక్షల రూపాయలను అందచేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 1204 మంది రైతులు కొత్త పట్టాపాసుపుస్తకాలు పొందారని, అయితే 404 మంది రైతులు మాత్రమే రైతు భీమా చేయించుకున్నారని, ఇంకా 731 మంది రైతులు రైతు భీమా చేయించుకోవాల్సి ఉందన్నారు. రైతు భీమా కోసం రైతులు తమ ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు, పట్టాపాసుపుస్తకం జిరాక్సు పత్రాలను తమ క్లస్టర్ ఏఈఓలకు అందచేస్తే సరిపోతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులకు రైతు భీమాపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.

## నేటి నుంచి నూలి పురుగు నివారణ కార్యక్రమం

**మునిపల్లి, జులై 19, ప్రభాతవార్త:** ఈ నెల 20వ తారీఖు నుంచి 27వ తేదీ వరకు వారం రోజుల పాటు కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తెలిపారు. నూలి పురుగు నివారణ కొరకు అల్బెండజోల్ మాత్రలను 3 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు మాత్రలు వేసుకోవాలని సూచించారు. అల్బెండజోల్ ఆసుపత్రి సిబ్బంది అందించిన మాత్రలను నమిలి చప్పరించిన తరువాత నీరు త్రాగాలన్నారు. ఆహారం తీసుకున్న తరువాతే మాత్రలు వేసుకో వాలన్నారు. మాత్రలు ఇంటి దగ్గర వేసుకునుటకు సిబ్బంది అందచేయకూడదన్నారు.

## గొడిగార్‌పల్లిలో పంచాయితీ భవన నిర్మాణానికి శ్రీకారం

**-భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**



పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్(కోహీర్), జులై 19, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని గొడిగార్‌పల్లి గ్రామంలో నూతన పంచాయితీ భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ గ్రామంలో 20 లక్షల రూపాయలతో పంచాయితీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొ న్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు, మాజీ మండల అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, ఎస్సీ విజిలెన్స్ కమిటి సభ్యులు రామకృష్ణ బంటు, గ్రామ సర్పంచ్ అనుసూజమ్మ తుక్కప్ప, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, నాయకులు వాసు నాయక్, నర్సింలు, రత్నం, రమేష్, రాచన్న, బింకం సింగ్, ఎల్లారెడ్డి, రాములు, కిషన్, కాశం అలీ తదితరులు పాల్గొన్నారరు.

## మంత్రి హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు తగవు

**అఖిలపక్ష నాయకులకు ఢిల్లీ వసంత్ సూచన**



విలేఖరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుపై అఖిలపక్ష నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్ పేర్కొన్నా రు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఢిల్లీ వసంత్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ మంగళవారం జహీరాబాద్ పట్టణంలో చెరుకు రైతుల ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష నాయకులు మంత్రి హరీష్‌రావుపై చేసిన వ్యాఖ్యలు సరికాదని, చెరుకు రైతులకు బకాయి బిల్లులు చెల్లించేలా ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లతో కలిసి కేన్ కమీ షనర్, కర్మాగారం యాజమాన్యంతో చర్చిం బకాయి బిల్లులు చెల్లిం చేలా చర్యలు తీసుకున్నట్లు, బిల్లులు చెల్లించేందుకు లిఖిత పూర్వక హామి సైతం చేసినట్లు గుర్తు చేశారు. భారత దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా తెలంగాణలో చెరుకు రైతులకు చెల్లిస్తున్నట్లు బిల్లులు చెల్లించ డం లేదని గుర్తు చేశారు. అఖిలపక్ష నాయకులు రైతులను పక్కదారి పట్టించి తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు యత్నిస్తున్నట్లు విచారం వ్యక్తం చేశారు. సిద్దిపేట, గజ్వేల్‌లా జహీరాబాద్ ప్రాంతం అభివృద్ది చెందేలా కృషి సల్పుతున్న మంత్రి హరీష్‌రావుపై అఖిలపక్ష నాయకులు విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాల కోసం రైతులను వాడుకోవడం తగదని ఢిల్లీ వసంత్ హితువు పలికారు.

### అమెజాన్ డీల్స్ వెనుక నైనా మాలిక్ కృషి

ప్రేమ్‌డే వేడుక మెంబర్‌లకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్‌లను ఆనందపరిచేదుకు అవిశ్రాంతంగా పని చేస్తున్న అమెజాన్ ప్రైమ్ ప్రోగ్రామ్ మేనేజర్ (డీల్స్) నైనా మాలిక్ చేస్తున్న కృషి తెరపైకి వచ్చింది. అమెజాన్ లో చేరిన నైనా కస్టమర్‌లను సంతోషపెట్టడానికి నిరంతరం పని చేస్తూనేవున్నారు. ఈ ప్రోగ్రామ్ మేనేజర్‌గా ఆమె ప్రైమ్‌సభ్యుల కోసం సాటిలేని డీల్ అనుభవాన్ని నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నారు.

### ఈ నెల 22 నుంచి అంతర్జాతీయ దేవాలయల కన్వెన్షన్ ఎక్స్ పో

అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్ ఎక్స్‌పో ప్రపంచంలోని పురాతన నగర మైన వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జులై 22 నుంచి 24వ రకు నిర్వహించనున్నట్లు టెంపుల్ కనెక్ట్ ఐటీసిఎక్స్ వ్యవస్థాపకుడుగిరీష్‌కులకర్ణి వెల్లడించారు.